31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 26 డిసెంబర్ 2025 పేజీలు : 8

## క్రిస్మస్ పండుగ సంతోషంగా జరుపుకోవాలి

### మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 25 :** క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గ క్రిస్టియన్ సోదర సోదరీమణులకు, పాస్టర్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. మంథని నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు మీ కుటుంబ సభ్యులందరికీ ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా మీకు హృదయపూర్వకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు మీ కుటుంబ సభ్యులందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, మీకు ఎల్లప్పుడూ కూడా విజయాలు కలిగించే విధంగా ఆ యేసు క్రీస్తు మీపై ఆశీస్సులు పలకాలని ఆ దేవున్ని కోరుతూ మీకు ఎల్లప్పుడు కూడా సంతోషంగా, సుఖంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మీకు మరొక వారు మీకు మీ కుటుంబ సభ్యులకు మరొక మారు హ్యాపీ క్రిస్మస్ మేరీ క్రిస్మస్ అన్నారు.





# యావర్ రోడ్డు విస్తరణపై రాజుకుంటున్న రాజకీయం

**విస్తరణ జరిగితేనే మళ్లీ రాజకీయాల్లో కొనసాగుతానంటున్న ఎమ్మెల్యే డా.సంజయ్**

**యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యే కాదా..? అంటున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 25 :** జగిత్యాల పట్టణంలో అతి ప్రధానమైన నిత్యం రాత్రి, పగలు అనే తేడా లేకుండా యమ డేంజర్ గా మారిన యావర్ రోడ్డు విస్తరణ గత 30 ఏళ్లుగా హామీలకే పరిమితమైంది. ఎంతో మంది ఈ రోడ్డుపై జరిగిన ప్రమాదాల్లో తీవ్ర గాయాలతో అంగవికలులయ్యారు. పలువురు దుర్మరణం పాలయ్యారు. జగిత్యాల పట్టణంలోని వివిధ ప్రజా సంఘాలు ఐక్యంగా ప్రజాపక్ష సమితిగా ఏర్పడి గౌరవ అధ్యక్షునిగా న్యాయవాది, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కన్వీనర్ న్యాయవాది సిరిపురం మహేందర్ నాయకత్వం అప్పట్లో యావర్ రోడ్డు విస్తరణకు పలు ఉద్యమాలు చేపట్టారు. ప్రతిపక్ష పార్టీలు సైతం ఆందోళనలు నిర్వహించాయి. కానీ వివిధ కారణాలతో కాలం వెల్లదీస్తున్నారే కానీ యావర్ రోడ్డు విస్తరణ కొ లిక్కిరావడం లేదని ప్రజల్లో, ప్రజా సంఘాల్లో ఆరోపణలు, విమర్శలు ఏళ్లుగా వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉండగా తాజాగా యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే మళ్లీ రాజకీయాల్లో కొనసాగుతానని సీఎం రేవంత్ రెడ్డితో వారి కార్యాలయంలో కలిసి యావర్ రోడ్డు విస్తరణపై చర్చించడం జరిగిందని, రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీదేవికి ఆదేశాలు ఇచ్చారని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో చేసిన ప్రకటన -2లో



## క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర మంత్రి అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 25 :** క్రిస్మస్ పర్వదినం పురస్కరించు కొని జగిత్యాల జిల్లా ఎండపల్లి. మండలం రాజారాంపల్లి గ్రామం చర్చిలోగురువారంనిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలోపాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, దయ, శాంతి, సౌభ్రాత ృత్వాన్ని బోధించిన యేసుక్రీస్తు సందేశం నేటి సమాజానికి ఎంతో అవసర మని ఆయన పేర్కొన్నారు. అన్ని మ తాలు, వర్గాల ప్రజలు ఐక్యత తో కలిసి జీవించాలనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమా లను అమలు చేస్తుం దని తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయమే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, చర్చ్ ఫాదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ స్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంబరాన్ని తాకిన క్రిస్మస్ సంబరాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 25 :** జగిత్యాల పట్టణంలో వివిధ క్రైస్తవ దేవాలయాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్క రించుకొని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల గురువులు క్రీస్తు దైవ సందేశాన్ని అందిస్తూ సర్వ మానవాళికి పాప విమోచన కొరకు ఏసుక్రీస్తు జన్మించాడని తెలిపారు. ధరూర్ క్యాంప్, నర్సింగాపూర్ లోని హెబ్రోన్ మందిరం లో జరిగిన పండుగ వేడుకల్లో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థనల్లో పలువురు మాజీ ప్రజాప్రతిని ధులు, నాయకులు పాల్గొని క్రైస్తవులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈఎస్ఐ వెస్లీ చర్చిలో రైట్ రెవరెండ్ జీవరత్నం, యేసు రక్తం, హెబ్రోను మందిరంలో బడుగు లాజరస్, అబ్రహం లు దైవ సందేశం అందించా రు. క్రిస్మస్ పర్వదిన వేడుకలను పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ సి.ఎస్.ఐ వెస్లీ చర్చ్, ఏసు రత్నం చర్చి లలో జరిగిన క్రిస్మస్ ప్రార్థనల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య, పార్టీ నాయకులు బండ శంకర్ తదితరులు ఉన్నారు.

**క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రమణ తనయుడు...**

క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పుర స్కరించుకొని వివిధ క్రైస్తవ దేవాల యాల్లో జరిగిన క్రిస్మస్ ప్రార్థనలల్లో ఉమ్మడి కరీంనగం -2లో

## సత్యనారాయణకు గోల్డెన్ స్టార్ అవార్డు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,డిసెంబర్ 25 :** మెట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఆర్ యూ పిపిటిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు అల్లకట్టు సత్యనారాయణ గోల్డెన్ స్టార్ అవార్డు 2025 అందుకున్నారు.విద్యారంగంలో సత్యనారాయణ అందిస్తున్న సేవలకు గాను గోల్డెన్ ఎరా బుక్స్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ వారు అవార్డు అందించారు.అవార్డు అందుకున్న అల్లకట్టు సత్యనారాయణను ఉపాధ్యాయులు,మిత్రులు,నాయకులు అభినందించారు.

## రాజపల్లి సర్పంచ్ "కట్కూరి మల్లారెడ్డి"కి సన్మానం



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్,డిసెంబర్ 25 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ నేతలు కొయ్యడ శ్రీదేవి కమలాకర్ దంపతులు ఇటీవల మండలంలోని రాజపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన కట్కూరి మల్లారెడ్డిని గురువారం సన్మానించారు.మల్లారెడ్డి సర్పంచిగా గెలిచి ప్రజల మనసులు గెలిచారని అన్నారు. గతంలో ప్రభుత్వ అధికారిగా, పాత్రికేయునిగా పనిచేశారని, అలాగే నేడు ప్రజాప్రతినిధిగా మారడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అయన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అనుచరునిగా రాజపల్లిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

## మౌలిక వసతుల కల్పనకు నడుంబిగించిన కొత్త సర్పంచ్



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,డిసెంబర్ 25 :** నూతనంగా గెలుపొంది బాధ్యతలు చేపట్టిన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్త పేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామంలో పాడయి లీకైన నీటి పైపులు, బోర్ వెల్స్,విద్యుత్తు సమస్యలు తీర్చేందుకు గురువారం చర్యలు చేపట్టారు.పంచాయతీ వద్ద పైపు లైన్ పగిలి పోయి నీటికి ఇబ్బందులు ఎదురౌతున్న దృష్ట్యా వాటికి మరమ్మతులు చేపట్టారు.గ్రామంలో పాడయి పనిచేయని చేతిపంపులను దగ్గరుండి రిపేర్ చేయించారు.గ్రామంలో విద్యుద్దీకరణ సమస్యలపై స్పందించి పరిష్క రించే పనిలో పడ్డారు.గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు రోజు వారి చెత్తను తొలగించేందుకు చర్యలు చేపడుతూ గ్రామస్థులు ఇందుకు సహకరించాలని సర్పంచ్ మహేందర్ రెడ్డి కోరారు. మొత్తానికి కొత్తపేట గ్రామ మౌలిక సదుపాయాల కల్పనలో నూతనోత్సాహంతో సర్పంచ్ ముందుకెళ్లడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 25 :** అభివృద్ధికి మారుపేరు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్ అన్నారు. అభివృద్ధిలో భాగంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలో నుండి ఎఫ్సీఐ గేట్ వరకు 9.90 కోట్ల డిఎం ఎఫ్.టి నిధులను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. డబుల్ రోడ్డుకు గాను మంత్రి శ్రీధర్ బాబు నిధులు విడుదల చేయించడంతో శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకాన్ని గురువారం సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చేశారు. గత పది సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోని రోడ్డు ప్రస్తుతం ఏకంగా డబుల్ రోడ్డు మంజూరు చేయించి పనులను కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్డు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెండింగ్లో ఉన్న మూల వాగు నుండి సంద్రకుంట వరకు రోడ్డుకు నిధులు విడుదల చేయించాలని శ్రీధర్ బాబును కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు సింగల్ విండో మాజీ చైర్మన్ మాజీ ఎంపిటిసి పిల్లి శేఖర్ తోపాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# యావర్ రోడ్డు విస్తరణపై రాజుకుంటున్న రాజకీయం

**మొదటి పేజీ తరువాయి....** పట్టణ ప్రజల్లో, ప్రజా సంఘాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా దీనికి కౌంటర్ గా యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యే కాదా..?, ప్రజల ఆస్తులను పరిరక్షించే బాధ్యత ఎమ్మెల్యేకు లేదా, సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన నిర్మాణాలను తొలంగించాలని, యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాల్సిన అవశ్యకత ఉందని, తాను సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశానని, దీంతో సీఎం స్పందించి అధికారులను నివేదిక అందించాలని ఆదేశించగా సుమారు రూ.100 కోట్ల వ్యయం అవుతుందని జిల్లా కలెక్టర్ సీఎం రేవంత్ రెడ్డికి నివేదించారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అటు ప్రస్తుత ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డిలు ఇరువురు యావర్ రోడ్డు విస్తరణపై కృషి చేస్తున్నామన్న ప్రకటనలతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనైనా ఫలితం రాబోతున్నట్లుగానే అనిపిస్తున్న 30 ఏళ్లుగా ఇలాంటి హామీ, ప్రకటనల్లో ఈ సారి తాజాగా కొలిక్కి వచ్చేట్లుగానే ఉంటుందని కొందరు, ఇదేమి విస్తరణ రాజకీయమో..? అని మరికొందరు, ఇరువురి నేతల ప్రకటనలు ఫలితం ఇస్తున్నట్లుగానే అనిపిస్తుందని పలువురు పట్టణంలో చర్చించుకుంటున్నారు. జగిత్యాల ఎమ్మెల్యేగా డా. సంజయ్ కుమార్ ఎన్నికైన తర్వాత వచ్చిన మున్సిపల్ ఎన్నికల్లో యావర్ రోడ్డు విస్తరణ తప్పనిసరిగా చేస్తామనే హామీని విస్తృతంగా ప్రచారం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత పాలకవర్గం యావర్ రోడ్డు విస్తరణలో జాప్యం చేయడంతో ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కంటి తుడువుగా ప్రభుత్వ స్థలాలు ఉన్న చోట మాత్రం 100 ఫీట్లకు విస్తరించి, ప్రైవేట్ ఆస్తులకు నష్టపరిహారం ఇచ్చి తర్వాతనే విస్తరిస్తామని చెబుతూ టిడిఆర్ ను తెరపైకి తెచ్చారు. ఈ టెడిఆర్ ను సైతం ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రెండేళ్ల తదుపరి 2023 ఆగస్టులో తెరపైకి తెచ్చారని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి విమర్శించారు. పదేళ్లు అధికారంలోకి ఉండి కూడా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ యావర్ రోడ్డు విస్తరణ ఎందుకు చేయలేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. కాగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెచ్చిన టిడిఆర్ సర్టిఫికేట్స్ ప్రస్తుత ఆస్తికి నాలుగు రేట్లు లాభం జరుగుతుందని చెప్పిన బాధితులు ఆసక్తి చూపలేదు. మున్సిపల్ అధికారులు 5 సార్లు సర్వే చేసి చివరకు యావర్ రోడ్డు విస్తరణలో 488 ఆస్తులను గుర్తించారు. నష్టపరిహారం ప్రకటించి వెంటనే యావర్ రోడ్డు విస్తరణ ఎందుకు చేయడం లేదని, వేములవాడ దేవస్థానం ఇరుకు రోడ్లను అక్కడి ఎమ్మెల్యే కొంతకాలంలోనే విస్తరణ చేయడం జరుగుతుందని, అలాగే జగిత్యాలలో ఎందుకు రాజకీయం చేస్తూ విస్తరించడం. లేదన్నా విమర్శలు తీవ్రమయ్యాయి. పట్టణ ప్రజలు యావర్ రోడ్డు విస్తరణపై తీవ్ర విమర్శలు, ఆరోపణలు వ్యక్తం చేస్తునే ఉన్నారు. గతంలో కొత్తవాడ రోడ్డు, గంజ్ రోడ్డుల్లో పాత, కొత్త భవనాలున్నా విస్తరణ మేరకు ఏలాంటి పరిహారం లేకుండా మున్సిపల్ ఆర్జెడి అధికారులు, స్థానిక అధికారులు, పోలీసులను పెట్టుకొని విస్తరించినట్లే ఈ యావర్ రోడ్డును ఎందుకు విస్తరించడం లేదని, అధికారులు అవినీతి వలనా..?రాజకీయాల పక్షపాతి వైఖరి వలనా అంటూ ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో యావర్ రోడ్డు కంటే మరీ ఇరుకైన టవర్ రోడ్డు ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా..? ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ టవర్ 4 వైపులా రోడ్డుతో పాటు, ధర్మపురి రోడ్డు నుంచి కొత్త బస్టాండ్ రోడ్డుకు ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను, ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఎందుకు ఆదేశించలేకపోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**వచ్చే ఎన్నికల తాయిలమా..?**

యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే రాజకీయాల్లో కొనసాగుతానంటున్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వ్యాఖ్యలు వచ్చే మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల తాయిలమా ..? అంటూ చర్చ సైతం పట్టణంలో జరుగుతుంది. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ను తొలగించే విషయంలో ఎమ్మెల్యేకు బాధ్యత లేదా..?, మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని, ప్రజా ఆస్తుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు తొలగించడం ఒక్క రూపాయి ఖర్చు లేకుండా చేయవచ్చని, ఇది మున్సిపల్ బాధ్యత అని మాజీ మంత్రి జీవన్రెడ్డి స్పష్టం చేస్తున్నా మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కాగా 30 ఏళ్లుగా హామీలకే పరిమితమైన యావర్ రోడ్డు విస్తరణ అంశంలో అటు మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి, ఇటు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రయత్నాలు చరమాంకంకు వచ్చినట్లుగా కన్పించడం, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే మళ్లీ రాజకీయాల్లో కొనసాగుతాననే వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చకు దారి తీశాయి. నేతల రాజకీయ భవిష్యత్తుకు ఈ విస్తరణ అంశం దోహదకారిగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ ఎన్నికలు కూడా తర్వాతలోనే జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇటీవలే ఒకేసారి రూ.2,780 కోట్ల నిధులు విడుదల చేసిందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మున్సిపాలిటీల్లో ఈ నిధులను ఖర్చు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో జగిత్యాల మున్సిపాలిటీలో రోడ్ల విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# ఢిల్లీ పర్యటనలో మానకొండూరు జడ్పీ విద్యార్థులు



**కరీంనగర్, డిసెంబర్,25 :** నాలుగు రోజుల విహారయాత్రకు గాను మానకొండూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు ఢిల్లీ చేరుకున్నారు.తొలిరోజు ఇండియా గేట్, ఎర్రకోట, అక్షర ధామ్ ను వారు సందర్శించారు. విద్యార్థులు ఢిల్లీ,మథుర,ఆగ్రాలలో విహార యాత్ర పూర్తి చేసుకుని తిరిగి రానున్నారు.వీరందరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన అధికారిక నివాసంలో భోజన,వసతి సౌకర్యం కల్పించారు. ప్రత్యేకంగా రవాణ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. తొలిరోజు ఆయా విద్యార్థులంతా ఢిల్లీలోని ఇండియా గేట్, నేషనల్ పోలీస్ మెమోరియల్, ఎర్రకోట, రాజ్ ఘాట్, బిర్లా మందిర్, అక్షర్ ధామ్ ఆలయం, నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్, సెంట్రల్ సెక్రటేరియట్లను సందర్శించారు.శుక్రవారం పార్లమెంట్, ప్రధానమంత్రుల సంగ్రహాలయం (పీఎం సంగ్రహాలయం)నం సందర్శించనున్నారు.అనంతరం హుమాయున్ సమాధి, సఫ్దర్‌జంగ్ సమాధి, పురానా ఖిల్లా, కుతుబ్ మినార్ వంటి ప్రముఖ చారిత్రక కట్టడాలను వీక్షించి దేశ చరిత్ర, శిల్పకళపై అవగాహన పెంచుకోనున్నారు. ఈనెల 27న మథురలోని శ్రీ కృష్ణ జన్మస్థలాన్ని సందర్శించి అనంతరం ఆగ్రాలో పర్యటిస్తారు. అదే రోజు సాయంత్రం దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా జమ్మికుంటకు తిరుగు ప్రయాణం అవుతారు.జాతీయ స్థాయి సంస్థలు, చారిత్రక కట్టడాలు,దేశ సాంస్కృతిక వారసత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మానకొండూరు ఉన్నత పాఠశాల అధ్యాపకులు ఈ పర్యటనను ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు ఢిల్లీ చేరుకున్నప్పటి నుండి వివిధ ప్రాంతాల సందర్శన పూర్తయ్యే వరకు అవసరమైన భోజన, వసతి, రవాణా సౌకర్యాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కల్పిస్తున్నారు.

# అంబరాన్ని తాకిన క్రిస్మస్ సంబరాలు

**మొదటి పేజీ తరువావయి....** జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ తనయుడు ఎల్ కార్తికేయ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ సిఎస్ఐ వెస్లీ చర్చ్, ధరూర్ క్యాంప్, హెబ్రాన్, బేతియల్ చర్చ్, గోవింద్ పల్లెలోని యేసు రక్తం మందిరంలో జరిగిన ప్రార్థనల్లో ఎల్ కార్తికేయ పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ శివారు కాలనీల వద్ద బస్ స్టాపు ఏర్పాటు చేయాలి

**-ఇబ్రహీంపట్నం సర్పంచ్ బద్దం గోపి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (25) :** ఆర్టీసి బస్సులోనే ప్రయాణం సురక్షితమని,ప్రైవేటు వాహనాలు ఎక్కవొద్దు, ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు అంటూ ఆర్టీసీ శాఖ వారు ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రయాణికులు ఉన్న స్టేజీలో బస్సు ఆపకుండా డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.జగిత్యాల జిల్లా



ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ గురువారం మెట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజును కలిసి రెండు కాలనీల వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా గోపి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని డబల్ బెడ్ రూముల సమీపంలో గల హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద, కొత్తూరు వెళ్లే రోడ్డు మార్గంలోని వడ్డెర కాలనీ ప్రైమరీ స్కూలు వద్ద బస్ స్టాప్ లేకపోవడంతో రెండు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు చోట్ల బస్‌స్టాప్‌లు ఏర్పాటు చేసినట్లయితే వారి ఇబ్బందులు తొలగించినట్లు అవుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ ని కలిసి సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు.

# క్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శం

**-మన మతాన్ని ప్రేమిస్తూ.. ఇతర మతాన్ని గౌరవించాలి**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 25 :** పండుగలను గౌరవించే సంస్కృతి తెలంగాణ ప్రభుత్వానికి ఉందని, క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శవంతమైనవని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.గురువారం



రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గ్రామ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుక ల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని చిన్నారు లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని మన మతాన్ని ప్రేమిస్తూ..ఇతర మతాన్ని గౌరవిం చాలని పేర్కొన్నారు.నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ,క్షమా గుణం,సహనం,దాతృత్వం,త్యాగం లాంటి గుణాలతో ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా మానవాళికి సందేశాన్ని ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ నిగ హనోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య, మున్ను,బత్తిని భూమయ్య, కడకుంట్ల నరేష్,మండ రమేష్,బత్తిని నాగరాజు, శివ,రాజేష్,నిగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిన గొప్ప వ్యక్తి యేసు ప్రభువు

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 25 :** ప్రపంచానికి శాంతి మార్గంలో నడిపిన గొప్ప వ్యక్తి ఏసుప్రభు అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని భేతని చర్చిలో జరిగిన క్రిస్మ స్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ యేసు ప్రభువు వాక్యలను పాటించడం ద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుంది అన్నారు. నియోజకవర్గంలో అన్ని చర్చిలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకల సందర్భంగా చర్చి ల సుందరీకరణ కోసం నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రకాష్ రాజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు మోర హనుమండ్లు,గిరి నాగభూషణం, పాస్టర్ మోషే, మాజీ పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు గన్నె రాజిరెడ్డి, పడిగేల రవీందర్ రెడ్డి, గండ్ర రమాదేవి అచ్యుత రావు,మహేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వాసికి కళా పురస్కారం



**చురకలు విలేకరి, జగిత్యాల,డిసెంబర్ 25 :** కరీంనగర్ జిల్లాలో కేంద్రంలో గురువారం ఫిలిం క్లబ్లో జరిగిన తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కొత్తఅనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాళోజి పురస్కారాల కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజుకు కళా రంగంలో అందిస్తున్న సేవలకు ప్రముఖ సినీ కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్ చేతుల మీదుగా గుండేటి రాజు కళా పురస్కారం అందజేశారు. గుండేటి రాజు కళాపురస్కారం అందుకోవడం పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# సర్పంచును సన్మానించిన రేషన్ డీలర్లు



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 25 :** ధర్మపురి మండలం నాగారం గ్రామ సర్పంచ్ ఎన్నికైన రేషన్ డీలర్ చిలుముల లక్ష్మణ్‌ను మండల రేషన్ డీలర్లు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడు గోపతి వెంకటేశ్వర్లు,రేషన్ డీలర్లు హరి ప్రసాద్,కొమ్ము లక్ష్మీనారాయణ, బెజ్జంకి మనోహర్‌రావు సుజాత బుచ్చి రాజం, సత్యనారాయణ స్వామి, అహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందు పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని అమ్మక్కపెట్ గ్రామంలో గురువారం పశు వైద్యాధికారులు నట్టల మందులు పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ కాశిరెడ్డి బస్కర్ రెడ్డి పశు వైద్య సిబ్బంది జమున ప్రారంభించారు.ప్రతి ఒక్క రైతు తమ గొర్రెలకు మేకలకు నట్టల మందు వేయించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర శ్రీనివాస్,సిబ్బంది తేజ,యాదవసంఘం నాయకులు రెబ్బటీ హరిష్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మక్కపేట్ సర్పంచ్‌కు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోనో అమ్మక్కపేట్ గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన కాశిరెడ్డి భాస్కర్ రెడ్డిని యాదవ సంఘం గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారులు,యాదవ సంఘం నాయకులు రెబ్బాస్ హరీష్ యాదవ్,అంకం రాజేందర్ యాదవ్,మాదం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కవనెంట్ చర్చిలో క్రిస్మస్ సందర్బంగా బట్టల పంపిణి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (25) :** గురువారం ఇబ్రహీంపట్నంలో కవనెంట్ చర్చిలో క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందికి,40 మంది వృద్ధులకు బట్టలను పాస్టర్ భీమ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ భీమ్ రెడ్డి యూత్ సభ్యులు క్రైస్తవులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి పాఠశాల క్రికెట్ పోటీలకు సహస్ర రాజ్ ఎంపిక

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 25 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ కు చెందిన దండుగులసహస్ర రాజ్ మధ్యప్రదేశ్ రాష్ట్రం లో జరిగే అండర్-19 జాతీయ స్థాయిక్రికెట్ పోటీలకు ఎంపికైంది. హైదరాబాద్ లో సీఐగా విధులు నిర్వహిస్తున్న దండుగుల రవిరాజు సుష్మ దంపతుల కుమార్తె సహస్ర రాజ్ వరంగల్ పబ్లిక్ స్కూల్లో 10 వ తరగతి చదువుతుంది.హన్మకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్పోర్ట్స్ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ పొందుతున్న ఎడమ చేతి వాటం బౌలర్, బ్యాట్స్ మెన్ వివిధ వేదికలపై



సహస్ర రాజ్ ప్రతిభ చాటింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-15, 19 మరియు 23 మహిళల పోటీల్లోప్రతిభ చాటి యువజన క్రీడాకారులను ప్రోత్స హించే వైఎస్సీఎల్ అండర్-16 పోటీల్లో తెలంగాణ జట్టుకు ఎంపికైంది. గత సంవత్సరం పాఠశాలల క్రీడా సమాఖ్య నిర్వహించే అండర్-17 బాలికల జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికై హర్యానాలో మంచి ప్రతిభ చూపింది. ఇటీవల సంగారెడ్డి లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల క్రికెట్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు కు నాయకత్వం వహిస్తూ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచింది. ఉత్తమ ప్రతిభకు తెలంగాణ అండర్-19 బాలికల క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు సంగారెడ్డి జిల్లా పాఠశాలల క్రీడా సామాఖ్య కార్యదర్శి గణపతి ఒక ప్రకటన లో తెలిపారు. వచ్చేనెల 1 నుండి 6 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం శివపురిలో జాతీయ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే 69వ అండర్-19 బాలికల జాతీయ క్రికెట్ పోటీలలో తెలంగాణ తరపున ఆడనున్నట్లు తెలిపారు. ఈమె క్రీడా ప్రతిభతో ఇలాంటి మరెన్నో విజయాలను సాధించాలని స్థానికులు, ప్రజా ప్రతినిధులు ఆశిస్తూ అభినందించారు.

# గ్రామ పంచాయతికి వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 25 :** ఎన్నో సమస్యలు, పనుల కోసం గ్రామపంచాయతీకి వచ్చే గ్రామస్తులకు త్రాగడానికి నీటి సౌకర్యం ఉండాలానే మంచి ఆలోచనతో మెట్ పల్లి మండల ఆత్మకూర్ గ్రామాల్లో గురువారం నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన లక్కం మహిపాల్ లాస్య దంపతులు మినిరల్ కూల్, హాట్ వాటర్ డిస్పెన్సర్ ను పంచాయతీకి బహుకరించారు. పనుల నిమిత్తం



పంచాయతీకి వచ్చే గ్రామప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలనే ఆలోచనతో ముందుకు వచ్చిన లక్కం మహిపాల్ దంపతులను పాలకవర్గం వారు అభినందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై యువత ముందుండాలని కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి మంచి సలహా సూచనలతో ముందుకుపోదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజారాం,ఉపసర్పంచ్ కసాడి తిరుపతి, కార్యదర్శి మహేష్,వార్డ్ సభ్యులు, నాయకులు చెట్పల్లి అంజయ్య, తుమ్మల రాజారెడ్డి,దుద్దుల తిరుపతి, ఏలేటి శ్రీను,డా మురళి,యాదవ సంఘ సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయంలో చోరీ

**-విచారణ చేపట్టిన జగిత్యాల డీఎస్పి రఘుచందర్**

**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 25 :** ధర్మపురి పట్టణ శివారులోని కమలాపూర్ రోడ్డులో గల శ్రీ అక్క పెల్లి రాజారాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు దొంగతనం పాల్పడ్డారు. ఆలయంలోని స్వామివారికి అలంకరించిన 2 కిలోల



వెండి పాన పట్ట మరియు అమ్మవారికి అలంకరించిన 8 గ్రాముల వెండి ముఖ కవచము కలిసి మొత్తం 2 కిలోల 8 గ్రాముల విలువైన వెండి ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించారు. ఈ ఘటనపై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఇన్చార్జి ఈఓ ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దొంగతనం జరిగిన ప్రదేశాన్ని జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, ధర్మపురి సీఐ రాంనర్సింహా రెడ్డి, ధర్మపురి ఎస్.ఐ. మహేష్ పరిశీలించారు. సంఘటన స్థలంలో ఫింగర్ ప్రింట్స్ టీమ్ చేరుకొని ఆధారాలను సేకరించారు.

## పెన్షన్ ప్రయోజనాల చెల్లింపునకు ఆర్థిక మంత్రికి వినతి

**టీ పెన్షన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 25 :** ఏడాదిన్నరకు పైగా పెన్షన్ ప్రయోజనాలు అందక రాష్ట్రంలో 16 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు వినతిపత్రం అందించామని రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ తెలిపారు. గురువారం హైదరాబాద్ లో డిప్యూటీ సీ ఎమ్.భట్టి విక్రమార్క ను కలిసి రాష్ట్ర వ్యాప్తంగా 16 వేల మంది పెన్షనర్స్ కు వెంటనే పెన్షనరీ బకాయిలు విడుదల చేయాలని, మెరుగైన ఫిట్మెంట్ తో పీ.ఆర్.సీ.,మంజూరు చేయాలని ,నగదు రహిత వైద్యం అందించాలని,తదితర సమస్యలు మంత్రి దృష్టికి తెచ్చామని హరి అశోక్ కుమార్ తెలిపారు.జిల్లా నుంచి టి.పి.సి.ఏ. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు వేలముల ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దంత వైద్య సేవలను వినియోగించుకోవాలి



**-గురువారం జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య చికిత్స చేయించుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా), డిసెంబర్ 25 :** ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న దంత వైద్య సేవలను అవసరమైన ప్రజలు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.దంత సమస్యల తో కొన్ని రోజులుగా ఇబ్బంది పడు తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ శస్త్ర చికిత్స (రూట్ కెనాల్) చేయించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గత కొంతకాలంగా పంటి నొప్పితో బాధపడుతున్నానని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న దంత వైద్య నిపుణుల సూచన మేరకు నేడు తనకు రూట్ కేనాల్ ట్రీట్మెంట్ విజయవంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు.దంతాలను పీకే స్థాయి నుంచి ఇప్పుడు దంతాలను కాపాడే సూపర్ స్పెషాలిటీ దంత వైద్య సేవలు నిర్వహించే స్థాయికి ప్రభుత్వ ఆసుపత్రులు ఎదిగాయని, జిల్లా కలెక్టర్ గా తాను, స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధుల నిరంతర పర్యవేక్షణ కారణంగా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు.వివిధ విభాగాల్లో క్లిష్టమైన ఆపరేషన్లు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, జిల్లా ప్రజలు సైతం ఆస్పత్రి అందించే విస్తృతమైన వైద్య సేవలు వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు.ఈ రూట్ కెనాల్ శస్త్ర చికిత్సలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సత్య అన్వేష్ డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ సుష్మితరావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్,ఉపసర్పంచ్‌లను సన్మానించిన మాజీ సహకారసంఘ చైర్మన్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నికైన బద్దం గోపి,ఉప సర్పంచ్ గా ఎన్నికైన నాంపల్లి రమేష్ ను గురువారం ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ సహకారసంఘం మాజీ చైర్మన్ అంకతి రాజన్న నుతనంగా గెలుపొందిన వారిని శాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి సత్యనారాయణ, జెడి సుమన్,పుప్పాల నాగేష్,నోముల రంజిత్,దోనికెన రాజేష్,గోపు రాజేందర్,జింక శ్రీనివాస్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారి వాజపేయి జయంతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం అంబేద్కర్ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 101 వ జయంతి వేడుకలు మండల బిజెపి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆటల్ జి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపతి జనార్ధన్, జిల్లా నాయకులు పారువెల్ల జీవనరావు, సంగ వెంకటగిరి, గాడిపెల్లి వెంకటేష్,మండల ప్రధానకార్యదర్శి దుబ్బాక సాగర్,మండల ఉపాధ్యక్షులు ధనిశెట్టి సత్యనారాయణ, దుంపేటి కిరణ్,శక్తి కేంద్రం అధ్యక్షులు శతర్ల సుమన్, మండల దళిత మోర్చ అధ్యక్షు డు మారపెల్లి తిరుపతి, బీజేవై ఎం నాయకులు ద్యావనపెల్లి అశోక్, సీనియర్ నాయకులు సుద్దాల రమేష్,బచ్చల తిరుప తి,మంచికట్ల శేఖర్,మొకనపెల్లి నాగేష్, పోరండ్ల రాజేందర్, తనుగుల సుధాకర్,గుమ్ముల అంజన్న,అడగట్ల లావణ్య, రాజవేణి లలిత తదితరులు పాల్గొన్నారు.

## కారులో చెలరేగిన మంటలు

**-త్రుటిలో తప్పిన ప్రాణాపాయం**



**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 25 :** కారులో మంటలు చెలరేగి పూర్తిగా కారు దగ్ధమైన సంఘటన మల్లాపూర్ మండలంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ఓ కుటుంబ సభ్యులు దైవ దర్శన నిమ్మితం ఆదెల్లి పోచమ్మ దేవాలయానికి గురువారం ఉదయం బయలు దేరారు. ఈ క్రమంలో మల్లాపూర్ మండలం ధాం రాజ్ పల్లి గ్రామ శివారులో పిల్లలకు కాలకృత్యాల నిమిత్తం డ్రైవర్ కారును ఆపగా కారు ముందు భాగం నుంచి పొగలు వ్యాపించాయి. అప్రమత్తమైన డ్రైవర్ కారులో నుంచి అందరినీ కిందకి దించారు. నిమిషాల వ్యవధిలో కారు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

# గ్రంథాలయ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తా


**-సింగారం గ్రామ సర్పంచ్ ముత్యాల ప్రమీలబాలరాజు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 25 :** గ్రంథాలయ అభివృద్ధికి గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ నూతన సర్పంచ్ ముత్యాల ప్రమీల బాలరాజు పేర్కొన్నారు.తేదీ 25-12-2025 రోజున సింగారం గ్రామంలో " సింగారం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులను గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగారం గ్రామ సర్పంచ్ ప్రమీలబాలరాజు మాట్లాడుతూ ప్రజలు గ్రంథాలయంను ఉపయోగించుకోవాలనీ ,యువత పోటీ పరీక్షలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సింగారం సర్పంచ్ ప్రమీల బాలరాజు,ఉపసర్పంచ్ గనగోని ధర్మాగౌడ్,వార్డుల సభ్యులు రామచంద్రం,అంజయ్య, బంటీ,మేఘన, మానస,భవానీ,సింగారం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కోల నారాయణ గౌడ్,ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్, ఉపాధ్యక్షులు డా.వాసరవేణి పర్శరాములు,ముత్యాల బాలరాజు, గ్రంథాలయం ఇంచార్జీ గొరిటం శ్రీనివాస్,సంస్థ సభ్యులు గనగోని మల్లేశం,షేక్ గఫార్,పుటకుల్ల అంజయ్య ,షేక్ మహబూబ్,ముష్కం దేవయ్య, కస్తూరి అశోక్,గనగోని తిరుపతి,ఎల్లం, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నవాబ్ బహదూర్ యార్ జంగ్

# వర్ధంతి వేడుకలకు హాజరైన గులాం అహ్మద్



**కరీంనగర్, డిసెంబర్ 25 :** ఏఐఎంఐఎం వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాయిదే-ఈ-మిల్లత్ నవాబ్ బహదూర్ యార్ జంగ్ 82వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయం దారుస్సలాంలో నిర్వహించిన ఖురాన్ ఖానీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ..ముస్లింల రాజకీయ అభివృద్ధి కోసం నవాబ్ బహద్దూర్ యార్ జంగ్ ఆనాడు గ్రహించి ఎంఐఎం పార్టీని స్థాపించారని చెప్పారు. ఆనాడు ఉన్నత లక్ష్యంతో స్థాపించిన ఎంఐఎం పార్టీ నేడు ఇంతింతై వటుడింతై బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ వైసీల నాయకత్వంలో దేశవ్యాప్తంగా విస్తరించిందని పేర్కొన్నారు. పీడిత తాడిత వర్గాల కోసం దళితులు ముస్లింల అభ్యున్నతి కోసం ఎంఐఎం పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఎంఐఎం పార్టీ బలోపేతం అయిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగరవేసేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందన్నారు.



### గెలిచిన ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ

# గ్రామాల అబివృద్ధికి కృషి చేయాలి

**-ముదిరాజ్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పెరుమండ్ల అంజయ్య**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 25 :**

సర్పంచులుగా ఉపసర్పంచులుగా వార్డు సభ్యులుగా గెలిచిన ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎల్లారెడ్డిపేట మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల అంజయ్య పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ గ్రామాల్లో ఎన్నికైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్ల ను ఎల్లారెడ్డిపేట మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం తరపున గురువారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు పేరుమండ్ల అంజయ్య అధ్యక్షత వహించగా రాజన్న సిరిసిల్ల జిల్లా సంఘం మాజీ అధ్యక్షులు రాణవేణి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మాజీ అధ్యక్షులు దండు శ్రీనివాస్ జల్ల సత్తయ్య మండల సంఘం ఉపాధ్యక్షుడు పర్ష సత్తయ్య జనరల్ సెక్రెటరీ పిట్ల మోహన్ సెక్రటరీ బోయిని మహాదేవ్ కోశాధికారి జజ్జరి బాలనర్సు, మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శి కోశాధికారులు పాల్గొన్నారు,ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన అగ్రహారం గ్రామ సర్పంచ్ మామిండ్ల కిషన్ పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ చేన్నమనేని మౌనిక,ఉప సర్పంచులుగా ఎన్నికైన జజ్జరి దేవేందర్ తిమ్మాపూర్ జెట్టి కిషన్ గుండారం జెల్ల ప్రశాంత్ వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన పెరుమండ్ల పద్మ నిమ్మల బాబు రేండ్ల సత్తవ్వ పిట్ల లక్ష్మి కోలకాని రాజేశ్వరి చాట్ల సునంద నరసవ్వ వినోద అబ్బెన గోపాల్ కనిమేని ప్రకాష్ జెట్టి మానస ఇమ్మడి రామచంద్రం దర్శనాల కవిత మామిండ్ల కనకయ్య దుర్గం వజ్రవ్వ కంకణాల ఆనంద్ కనకట్ల సతీష్ కనకట్ల రజిత అంబాటి అనిత జెల్లరవి జెల్ల గణేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెరుమండ్ల అంజయ్య మాట్లాడుతూ వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎంపీపీ ఎన్నికలలో పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో మన ముదిరాజులను అత్యధికంగా గెలిపించుకోవాలన్నారు.




## రోడ్డుకు ఇరువైపులు ఉన్న పిచ్చి చెట్లను తొలగింపు

**-సర్పంచ్ మండల కుమారస్వామి**



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 25 :** వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మండల కుమారస్వామి గురువారం గ్రామంలో రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లు,తుమ్మ చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారస్వామి మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో అభివృద్ధి నోచుకోలేదని, మొదట పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపున చెట్లు ఉండడం ద్వారా రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాహనదారులు ఇబ్బంది,పడుతున్నారని దృష్ట్యా పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని పరిశుద్ధంపై తదితర చేయాల్సిన పనులు తొందరలోనే చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 25 :** వీణవంక మండలకేంద్రంలోనీ షాలెం ,సిఎస్ఐ,చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్లు బ్రదర్ జోనాథన్, మేతుషేలా,యేసు రత్నం మాట్లాడుతూ..యేసు క్రీస్తు జననం గురించి బైబిల్ సెలవిస్తున్న మాటలు చాలా గంభీర మైనవి. ఆ రోజుల్లో రోమా సామ్రాజ్యాన్ని అగస్టస్ సీజర్ పరిపాలిస్తున్నాడు. కార్యక్రమంలో భాగంగా పిల్లలు కడబండ కీర్తి శారా, కరుణశ్రీ లు నృత్యాలతో అలరించారు. సందర్భంగా సమ్మిల్ల ప్రసాద్ నూతన గ్రామ సర్పంచ్ సరోజనా రాజేందర్,ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్, వార్డ్ మెంబర్ అనుషలకు శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులల రవి,వోరెం రవి,కరుణాకర్,సురేష్,అభిషేక్,మాదాసి సునీల్,సమిళ్ల బాబూరావు,ప్రకాష్,ప్రమోద్ రావు,రాజ్ కుమార్,సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 25 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నూతన సర్పంచ్‌గా గెలుపొందిన దొమ్మాటి నర్సయ్య, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డిలను నారాయణపూర్ గ్రామ మిత్రబృందం గురువారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం ప్రతినిధులు పాముల దేవయ్య, లద్దు నూరి తిరుపతి, సూర భాస్కర్, బుర్క గోపాల్, పంతం రామచంద్రం, బొల్గం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జునస్వామి శోభాయాత్రకు ఆహ్వాన పత్రం అందజేత

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 25 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 8వ కాలనీ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ మల్లికార్జున స్వామి శోభయాత్ర బోనాల ఉత్సవ సందర్భంగా గురువారం రోజున పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రం అందజేసినట్లు అధ్యక్షుడు గడ్డం తిరుపతి యాదవ్ తెలిపారు. ఇందులో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ,మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మరియు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ని మరియు ఆబ్జెక్ట్ జీఎం బండి



వెంకటయ్య ని ఆర్జె శ్రీ జి ఎం నరేంద్ర సుధాకర్ రావు ని ఆహ్వాన పత్రికను తో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం తిరుపతి యాదవ్ ప్రధాన కార్యదర్శి దొరగాండ్ల సాంబమూర్తి యాదవ్ రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మన వేణి కుమార్ యాదవ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు రేష వేణి కేశవులు యాదవ్ బక్కతట్ల చంద్రశేఖర్ యాదవ్ శిలారపు లక్ష్మణ్ యాదవ్ బండ రాజకుమార్ యాదవ్ మారం కొమురయ్య యాదవ్ మారం మల్లేష్ యాదవ్ కొమ్మ కుమార్ యాదవ్ పాశం ఓదెలు యాదవ్ గొడుగు రమేష్ యాదవ్ గడ్డం శరత్ యాదవ్ వెలుపుల నాగరాజు యాదవ్ జున్నువాల రవికుమార్ యాదవ్ సిలారపు మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసు ప్రభువు బోధనలు ప్రపంచానికి మార్గం చూపాయన్నారు

**-సీఎం రేవంత్ రెడ్డి క్రిస్మస్ కానుక**
**-ప్రార్థన మందిరాలకు రూ.30 వేల చొప్పున.. రూ.33 కోట్లు కేటాయింపు**
**-పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 25 :** పెద్దపల్లి ఎమ్మెల్యే గురువారం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.క్రిస్మస్ పండగను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ప్రగతినగర్ ఇండియా మిషన్ స్కూల్ వద్ద గల భేతేల్ ప్రార్థన మందిరం,శాంతినగర్ కెనాల్ కాలువ వద్ద గల న్యూ బిలివర్ ప్రార్థన మందిరం,కవునేంట్ ప్రార్థన మందిరం, అమర్ నగర్‌లోని కలవేరి ప్రార్థన మందిరం మరియు పట్టణంలోని మొగల్పుర ప్రాంతంలోని సి.ఎస్.ఐ ప్రార్థన మందిరాలలో మరియు సుల్తానాబాద్ పట్టణంలోని భేతేల్ గ్లోబల్ చర్చిలో జరిగినటువంటి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ప్రతి వ్యక్తి సన్మార్గం లో భక్తి భావనతో ప్రార్థనలు చేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ప్రత్యేకం వాటిని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం,సహనం,సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు.ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా,ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు.సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 7,000చర్చిలకు పండుగ ఖర్చుల నిమిత్తం మొత్తం 33 కోట్ల రూపాయల ను కేటాయించినట్లు తెలిపారు.ప్రతి చర్చికి 30వేల రూపాయల చొప్పున నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు,క్రైస్తవ సోదర సోదరీమణులు,స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నర్సింగరావు



**చురకలు ప్రతినిధి ఇబ్రహీంపట్నం డిసెంబర్ 25 :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పలు చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సాటి మనుషుల మధ్య ప్రేమ సమాజ శాంతి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన గొప్ప బోధన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సర్వ మతాలను సమానంగా గౌరవిస్తూ సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజలందరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగామ్ గంగాధర్, అమ్మక పేట సర్పంచ్ భాస్కర్ రెడ్డి, వంశీ పిట్టల, కంతి ప్రమోద్, పాస్టర్లు కత్తి బాబురావు, బలిపీఠం, గిద్యోన్, జోసెఫ్ లు ఉన్నారు



## ఇంద్రమ్మ ఇళ్లను ప్రారంభించిన

# జువ్వాడి నర్సింగారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, డిసెంబర్ 25 :** కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్ల పట్టణం బిలాల్‌పూర్‌లో ఇంద్రమ్మ పథకం కింద లబ్ధి పొందిన ఇంటి యజమాని ఇంద్రమ్మ ఇల్లును కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని పేదలకు ఇంద్రమ్మ పథకం ఒక గొప్ప వరంగా మారిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు గౌరవంగా జీవించే అవకాశాన్ని కల్పించడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీం, మాజీ కోరుట్ల మున్సిపల్ చైర్మన్ అన్నం అనిల్, రిజ్వాన్, రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్లపేట నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ పాలక వర్గానికి సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 25 :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు చెందిన ఉపాధ్యాయులు కోరుట్లపేట నూతన సర్పంచ్ మేడిపల్లి జ్యోతి దేవానందం,ఉప సర్పంచ్ గూడా నారాయణ రెడ్డిని వార్డు సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల కుల పెద్దలు కలసి కట్టుగా ఉండి అభివృద్ధి చేసుకుందమని అన్నారు.

# ఎంప్లాయిస్ వెల్ఫేర్ క్యాలెండర్ ఆవిష్కరణ




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 25 :** ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ను గురువారం ఆవిష్కరించారు.ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ రాష్ట్రఅధ్యక్షులు ఆదిల్ షరీఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సలహాదారులు షబ్బీర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సినాద్ జిల్లా ప్రాధాన కార్యదర్శి గౌస్ పాషా సెక్రటరీ జాహిద్ గారు ఖాజా మజ్హర్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# హుజురాబాద్‌లో వాజపేయి జయంతి



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, డిసెంబర్ 25 :** బీజేపీ నేతలు హుజురాబాద్లో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జయంతిని నిర్వహించారు.పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద వాజపేయి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ నేత గంగిశెట్టి రాజు మాట్లాడుతూ.. నాడు దేశంలో రెండు సీట్లు మాత్రమే బీజేపీకి ఉండేవని కానీ దేశప్రజల్లో వాజపేయి నమ్మకం కలిగించి అధికారంలోకి తీసుకురాగలిగారని అన్నారు. అయన రాజకీయనేతగా కాకుండా గొప్ప రాజనీతిజ్ఞునిగా పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు.మచ్చలేని నేతగా పదవులకు వన్నె తెచ్చారని అన్నారు. అయన రాజకీయ నేతల,ప్రజల మనసులను గెలుచుకున్నారని, అయన వాగ్దాటి, కవిత్వం తో అందరిని కట్టిపడేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావులవేణు పట్టణమాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు.పట్టణ మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి నల్ల సుమన్ సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్ తిప్ప బత్తిని రాజు కొలిపాక శ్రీనివాస్ ఎంసాని శశిధర్ కొడిమ్యాల పవన్ అంకతి వాసు యాలసంజీవరెడ్డి .గంటసంపత్ సైదాపూర్ మాజీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ బింగి కరుణాకర్ మోడెప్ వినయ్ సొల్లు మోహన్ ఆవుల సదయ్య క్యాస వెంకటేష్ తాళ్లపల్లి దేవేంద్ర భీమోజి వెంకట్ . రాపాక రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయిదు తరాల అపురూప సమ్మేళనం

**-ఒక్క వేదికపైకి చేరిన 200 మంది**

**-మంథని కొంతం కిష్టయ్య కుటుంబ వారసులు ఆదర్శం**



**చురకలు విలేఖరి,హైదరాబాద్, డిసెంబర్, 25 :** ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయి విలువలు ప్రశ్నార్థకమవుతున్న ప్రస్తుత తరుణంలో ఇదొక అపురూప సన్నివేశం.ఒకే కుటుంబానికి చెందిన దాదాపు 200 మంది ఒక వేదికపై కలుసుకుని ఆనందానుభూతిని పొందిన సందర్భమిది. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన కొంతం కిష్టయ్య, అమ్మాయి దంపతుల వారసులు గురువారం హైదరాబాద్ కొండాపూర్ లోని అపర్ణా సెరేన్ కమ్యూనిటీ లో కలుసుకున్నారు. 80 ఏళ్ల వృద్ధులు మొదలుకొని ఆరు నెలల శిశువుల వరకు అయిదు తరాల వారు ఇందులో పాలు పంచుకున్నారు.సామాన్య నేపథ్యం నుంచి మొదలైన ఒక కుటుంబం, కేవలం చదువునే ఆయుధంగా మలుచుకుని ఐదు తరాల సంబరాన్ని జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఈ కుటుంబం, నేడు సమాజంలో పదిమందిని నడిపించే నాయకత్వ స్థానాలకు ఎదగడం విశేషం.ఈ అపురూప కలయికలో నాటి కష్టాలను తలుచుకుంటూ,నేటి విజయాలను చూసి ఆ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ మూలాలను మరువకుండా, విద్య ద్వారా తలరాతను మార్చుకోవచ్చని నిరూపించిన ఈ ఐదు తరాల ప్రయాణం నేటి సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తి. పెద్దల ఆశీస్సులు, పిల్లల ప్రగతి కలగలిసిన ఈ వేడుక ఒక అద్భుత దృశ్యంగా నిలిచింది.ఈ సందర్భంగా కుటుంబ వృక్షాన్ని చిత్రరూపకంగా ప్రదర్శించారు.తర్వాత ప్రతి కుటుంబానికి చెందిన వారు పరిచయం చేసుకున్నారు. ఆటపాటలు, చిన్నారుల కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మంథని ఫ్యామిలీ గ్రూప్ వాట్సాప్ బృందం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి విజయవంతం చేసింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి అనేక వ్యయ ప్రయాసలకోర్చి, చలిని కూడా లెక్క చేయకుండా అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. కుటుంబ పెద్దల విలువలు, సభ్యులందరి ఫొటోలు, పరిచయాలతో ప్రత్యేక పుస్తకాన్ని ప్రచురించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. విదేశాల్లో ఉంటున్న కుటుంబ సభ్యులు ఆన్లైన్ లో పాల్గొన్నారు. ఇలాంటి వేడుకలు ప్రస్తుతం అత్యంత అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

# హుజురాబాద్‌లో వాజపేయి జయంతి



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 25 :** బీజేపీ నేతలు హుజురాబాద్లో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జయంతిని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద వాజపేయి చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత గంగిశెట్టి రాజు మాట్లాడుతూ.. నాడు దేశంలో రెండు సీట్లు మాత్రమే బీజేపీకి ఉండేవని కానీ దేశప్రజల్లో వాజపేయి నమ్మకం కలిగించి అధికారంలోకి తీసుకురాగలిగారని అన్నారు. అయన రాజకీయనేతగా కాకుండా గొప్ప రాజనీతిజ్ఞునిగా పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. మచ్చలేని నేతగా పదవులకు వన్నె తెచ్చారని అన్నారు. అయన రాజకీయ నేతల, ప్రజల మనసులను గెలుచుకున్నారని, అయన వాగ్దాటి, కవిత్వం తో అందరిని కట్టిపడేశారని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావులవేణు పట్టణమాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు .పట్టణ మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి నల్ల సుమన్ సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్ తిప్ప బత్తిని రాజు కొలిపాక శ్రీనివాస్ ఎంసాని శశిధర్ కొడిమ్యాల పవన్ అంకతి వాసు యాలసంజీవరెడ్డి .గంటసంపత్ సైదాపూర్ మాజీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ బింగి కరుణాకర్ మోడెప్ వినయ్ సొల్లు మోహన్ ఆవుల సదయ్య క్యాస వెంకటేష్ తాళ్లపల్లి దేవేంద్ర భీమోజి వెంకట్ . రాపాక రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వాడ వాడన వెలిచాల రాజేందర్రావు పుట్టినరోజు వేడుకలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 25 :** కరీంనగర్లో వాడవాడన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పుట్టినరోజు వేడుకలు గురువారం కాంగ్రెస్ నాయకులు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పొన్నం మధు రాష్ట్ర అధికార ప్రతినిధి యువజన కాంగ్రెస్ కార్ఖాన్ గడ్డ వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కరీంనగర్ అధ్యక్షుడు కృపా సాగర్, కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు విశాల్, వరప్రసాద్, సందీప్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోన్నం మధు మాట్లాడుతూ వెలిఛాల రాజేందర్ రావు ప్రజాసేవ మునుముందు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆయురారోగ్యాలతో ఉండాల న్నారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు పంజాల కృపా సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కరీంనగర్ పట్టణంలోని గీత భవన్ చౌరస్తాలో వెలిచాల రాజేందర్ రావు గ జన్మదిన వేడుకలు టపాసులు కాల్చి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంజాల కృపా సాగర్ మాట్లాడుతూ వెలిచాల రాజేందర్రావు నాయకత్వం కరీంనగర్ యువజన కాంగ్రెస్ విభాగానికి ఎంతో బలాన్ని చేకూర్చిందని వారు ఇలాగే యువతను ప్రోత్సహిస్తూ మరెన్నో పదవులు అందుకోవాలని నిండు నూరేళ్లు ఇలాగే ప్రజల మధ్య ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్నాయక్, నాయకులు పొన్నం మధు,రేగొండ సందీప్, ఆకుల ఉదయ్ యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షులు ఉప్పారి విశాల్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు జెర్రిపోతుల వాసు, ప్రధాన కార్యదర్శి కొయ్యడ వేణు,కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నాయకులు సుఫియన్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**ఆకుల ఉదయ్ ఆధ్వర్యంలో అన్నదానం..**

కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదిన సందర్భంగా కరీంనగర్ యూత్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మొహమ్మద్ మాజీద్ అలీ ఆధ్వర్యంలో దర్గా హజరత్ సయ్యద్ కరిముల్లా షా ఖాద్రీ దర్గాలో చాదర పూలు సమర్పించారు. ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ హబీబ్ రజా(హాజీ).హైమద్ అలీ.మహమ్మద్ కరీం.మొహమ్మద్ ఆసిఫ్.మొహమ్మద్ షరీఫ్.మొహమ్మద్ సలీం.అస్లాం.అయూబ్.తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వర దేవాలయంలో వెలిఛాల రాజేందర్రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చన రాజేంద్ర రావు పేరిట నిర్వహించారు.

**అనంతుల రమేష్ ఆధ్వర్యంలో అన్నదానం**

కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు గారి జన్మదినం సందర్భంగా ఆటోనగర్ లోని అనాథ వృద్ధుల ఆశ్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమెరికాలో జాప శరత్‌కు రెండు పేటెంట్లు

**-ఏటీ అండ్ టీ సంస్థలో పని చేస్తున్న భారతీయ యువకుడికి అరుదైన గౌరవం**



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ డిసెంబర్ 25 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌కు చెందిన జాప శరత్ రెడ్డికి అమెరికాలో రెండు పేటెంట్లు మంజూరయ్యాయి. అమెరికా యునైటెడ్ స్టేట్స్ పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్ కార్యాలయం ఆయన రూపొందించిన రెండు ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలకు ఈ పేటెంట్లను మంజూరు చేసింది. జ్ఞాన గ్రాఫ్ ఆధారంగా పనిచేసే హైబ్రిడ్ ప్రశ్న–సమాధాన వ్యవస్థకు 2024 డిసెంబర్ 10న ఒక పేటెంట్ లభించగా,ఆన్‌లైన్ ప్రవర్తనల ఆధారంగా అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించే విధానానికి 2025 మార్చి 4న మరో పేటెంట్ లభించింది.ఈ పేటెంట్లు ప్రపంచ ప్రఖ్యాత టెలికాం సంస్థ ఏటీ అండ్ టీ తరఫున నమోదు కావడం విశేషం.అలుగునూర్‌కు చెందిన యువకుడు అంతర్జాతీయ స్థాయిలో సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

# రహదారి వెడల్పు పనులు ప్రారంభం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 25 :** నుస్తులాపూర్ గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా,గ్రామంలో రహదారి వెడల్పు కార్యక్రమంలో భాగంగా ప్రజల సౌకర్యార్థం రోడ్డుకు అడ్డుగా ఉన్న కొన్ని ఇళ్లను తొలగించడం జరుగుతున్నది.ఈ చర్యలను ఎవరూ కూడా అన్యథా భావించకుండా, అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియను న్యాయబద్ధంగా మరియు సవ్యంగా చేపడుతున్నాము అని నుస్తులాపూర్ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య – శ్రీనివాస రావు గారు తెలిపారు.ఈ ప్రక్రియలో ఎవరికీ ఇబ్బందులు కలగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాము.అందువల్ల గ్రామ ప్రజలందరూ దీనిని సానుకూలంగా స్వీకరించి, గ్రామపంచాయతీ సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని మనవి చేస్తున్నాము. ప్రజలందరికీ సౌకర్యం కలిగేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలందరూ భాగస్వాములుగా నిలిచి, సహకారం అందించాలని గ్రామపంచాయతీ తరఫున వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 25 :** హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య గురువారం హుజురాబాద్ పట్టణంలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కట్ చేసారు.పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసారు.కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ..క్రీస్తు శాంతి సామరస్యాన్ని,ప్రేమను,కరుణను బోధించాడని అన్నారు. క్రీస్తు చూపిన బాటలో అందరిని ప్రేమించాలని, అందరిపట్ల కరుణ దయ కలిగి ఉండాలని అన్నారు. కమిషనర్ సమ్మయ్య క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొల్లు బాబు, రొంటాల సుధీర్, పాత్రికేయుడు కేశిరెడ్డి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదేలే అంటున్న బంగారం వెండి ధరలు

**-సామాన్యులకు అందని పుత్తడి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, డిసెంబర్ 25 :** వెండి,బంగారం ధరలు మళ్లీ జోరందుకున్నాయి. వెండి ధరల గురించి చెప్పనక్కరలేదు.తారాస్థాయిలో రేటు పలుకుతోంది.కిలో వెండి ధర ఏకంగా రూ.5 వేలకు పెరిగి ఆల్ టైమ్ రికార్డు రూ.2,31,000 కు చేరింది. వెండి దూకుడు చూస్తుంటే వచ్చే ఏడాది జనవరిలోనే రూ.2,50,000 వేలు పలికినా ఆశ్చర్యపడనక్కరలేదు అంటున్నారు నిపుణులు.అలాగే రానున్న రోజుల్లో బంగారం కొనాలి అంటే సామాన్య మానవుడు కొనే పరిస్థితి నెలకొనలేదు. ఫిబ్రవరిలో పెళ్లిళ్లు ఉండడంతో సామాన్య మానవులు ధరలను చూసి లబోదిబో,వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి.గుడ్ రిటర్న్స్ వెబ్సైట్ ప్రకారం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,40,400కు చేరుకుంది.కేవలం గంటల వ్యవధిలోనే బంగారం ధరలు దూకుడు మీదున్నాయి.ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.వేల ధరమేర పెరిగి రూ.1,31,000కు చేరుకుంది. కొన్ని రోజులుగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్న వెండి ధర గురువారం కూడా అదే ట్రెండ్ను కొనసాగిస్తోంది. ఏకంగా రూ.5వేల మేర పెరిగి రూ.2,19,000కు చేరుకుంది. అంతర్జాతీయంగా కూడా పసిడి,వెండి ధరలు చుక్కలను అంటాయి.24 క్యారెట్ల ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 4,383 డాలర్లను తాకింది.అక్టోబర్లో నమోదైన జీవితకాల గరిష్ఠం కంటే 1.5శాతం మేర పెరిగింది. ఔన్స్ వెండి ధర కూడా 3.4 శాతం మేర పెరిగి 70 డాలర్లకు చేరువైంది.ఫెడ్ రేట్లో కోతపై పెరిగిన అంచనాలతో బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయని నిపుణులు చెబుతున్నారు.ఇదే డిసెంబర్ 24వ తేదీన వెండి కిలో ధర రూ.2,10,000 ఉండటం గమనార్హం. పసిడి కూడా ఏమాత్రం తగ్గకుండా పరుగు లంకించుకుంది. 24 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.1,40,400కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1000 పెరిగి రూ.1,30,000లకు చేరింది. పసిడి ధరలు కూడా మరింత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.బంగారం ధర ఇలాగే ఉంటే సామాన్యులు మాత్రం బంగారం దిక్కు చూడకుండా రోల్డ్ గోల్డ్ వేసుకునే పరిస్థితి నెలకొంది అని సామాన్యులు తెలుపుతున్నారు. రానున్న ఫిబ్రవరి పెళ్లిళ్ల సీజన్లో బంగారం ధర ఎంతవరకు పరుగెడుతుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

### దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే

# గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి జరగాలి

**-పి.సుగుణాకర రావు**
**-వ్యవసాయ అనుబంధ రంగాలతోనే రైతుకు అధిక ఆదాయం**
**-కిసాన్ గ్రామీణ మేళాలో వక్తల అభిప్రాయం**





**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్ 25 :** కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహిస్తున్న 'కిసాన్ గ్రామీణ మేళా' రెండవ రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా కొనసాగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు,నిపుణులు రైతులు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, ఆదాయ వృద్ధి మార్గాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ జాగరణ్ అధ్యక్షులు,మేళా నిర్వాహకులు పి. సుగుణాకర్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ,మిడ్ మానేరు, ఎగువ మానేరు,కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులతో జల కూడలిగా రూపాంతరం చెందిందని తెలిపారు. సమృద్ధిగా నీటి వనరులు ఉన్న ఈ ప్రాంతంలో రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా,చేపలు, రొయ్యల పెంపకం వంటి లాభసాటి రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు.భవిష్యత్తులో ఇక్కడి నుంచే విదేశాలకు చేపలు,రొయ్యలు ఎగుమతి చేసే స్థాయికి రైతులు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఎల్.జలపతిరావు మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు సాధించడమే కాకుండా పంట మార్పిడి విధానాలు అనుసరించాలన్నారు. ముఖ్యంగా ఎఫ్‌పీఓల ద్వారా సంఘటితమై, పంటల ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ బాధ్యతలను రైతులు స్వయంగా నిర్వహించినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని స్పష్టం చేశారు.ప్రముఖ వ్యవసాయ నిపుణులు, స్వామినాథన్ శిష్యులు వెంకటేశ్వర్లు రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, వాటికి సాధ్యమైన పరిష్కార మార్గాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి రైతులకు అంకితమిచ్చారు.జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రభాకర్ గొర్రెల పెంపకం, చేపల పెంపకంలో ఉన్న లాభాలను వివరించారు.కరీంనగర్ డైరీ జనరల్ మేనేజర్ శంకర్ రెడ్డి పాడి పరిశ్రమ రైతులకు ఎలా అండగా నిలుస్తుందో వివరించారు.మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా మేళా ప్రాంగణంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ అధ్యక్షులు,రైతులు పాల్గొన్నారు.మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సంద ర్శించేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపే తమే దేశాభివృద్ధికి మూలాధారం అని వక్తలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

### ధర్మపురిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న

# ప్రాంతీయ పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్

**చురకలు విలేఖరి,ధర్మపురి, డిసెంబర్ 25 :** ప్రాంతీయ పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్ కుటుంబ సమేతంగా ధర్మపురికి విచ్చేశారు.ఈ సందర్భంగా గోదావరి నదిలో పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం,ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారి సన్నిధిలో శాంతి, సౌఖ్యాలు, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు యాతాకుల అశోక్ కుటుంబ సభ్యులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.ఈ సందర్భంగా యాతాకుల అశోక్ మాట్లాడుతూ, ధర్మపురి క్షేత్రం ఆధ్యాత్మిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తోందని, గోదావరి నది స్నానం అనంతరం స్వామివారి దర్శనం చేయడం ఎంతో ఆనందం, ఆత్మసాంత్వ నను కలిగించిందన్నారు. సమాజ



హితానికి, చిన్న ప్రాంతీయ పత్రికల అభివృద్ధికి స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.ధర్మపురి పుణ్య క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది.

# యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది



**-క్రిస్మస్ వేడుకల్లో దైవజనులు శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 25 :** యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పదని ఆయన జన్మ పవిత్రమైనదని హైదరాబాద్ నుండి వచ్చిన దైవజనులు శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన క్రిస్మస్ సందేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ అనుసరించదగినవని ప్రపంచంలో శాంతిని స్థాపించాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీయోను క్వాయర్ వారు ఆలపించిన క్రిస్మస్ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ తాత వేషంలో వచ్చిన శాంతా క్లాస్ క్రైస్తవులకు చాక్లెట్లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సాహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ దూడ మహేష్, అజ్మీరా దయా రాజు, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, మంథని ప్రసాద్, అందె రమేష్, రామగిరి కుమార్, ఈర్ల సదానందం, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదు ల వెంకన్న, ఎంపీడీసీఎల్ అడ్వైజర్ కాచే శశిభూషణ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మంథని సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సర్పంచులు జాడి రామస్వామి, ఆర్ల నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 25 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో గురువారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యంగా మహాత్మా నగర్ గ్రామం ఎల్ఎండి కాలనీలో గల సిఎస్ఐ ఆల్ సెయింట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ పాస్టర్ చైర్మన్ రెవరెండ్.రెడ్డి మల్ల ప్రసాద్ క్రిస్మస్ కు సంబంధించి వాక్యోపదేశం చేశారు. ఏసు పుణ్యపురుషుడు అని అన్నారు. విశ్వాసులమైన మానవులు దేవుణ్ణి కొనియాడాలని తోటి సహోదరులను ప్రేమించాలని,ప్రేమించకపోతే హంతకులమే అని అన్నారు. మనుషుల మైన మనం అందరితో సమాధానంగా ఉండాలని యెహోవ చెప్పారని అన్నారు.చీకటి వెలుగుల సంగమమే క్రిస్మస్ అని ప్రజలందరూ శాంతి సమాధానంతో కలిసి మెలసి ఉండాలి అని సూచించారు.ప్రస్తుతం అన్యాయం ,పాపము పెరిగి పోయిందని, ప్రజలు దేవునికి వ్యతిరేకమైన మార్గంలో వెళు తున్నారు. అందరినీ సన్మార్గంలో నడిపించేందుకు అందరినీ ప్రక్షాళన చేయడానికే ఏసు జన్మించాడానీ బోధించారు. ఈ వేడుకల్లో భాగంగా క్రైస్తవులు క్రిస్మస్ ప్రత్యేక గీతాలను ఆలపించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు సండే స్కూల్ చిల్డ్రన్స్ తో కలిసి పాస్టర్ రెడ్డి మల్ల ప్రసాద్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం అందరూ ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.